క్లుప్తంగా

ఆలయ అభివృద్ధికి ఎమ్మెల్సీ నిధులు

భద్రాచలంటౌన్: పట్టణంలోని గోల్డ్ స్మిత్ కాలనీ గోవిందమాంబ సమేత శ్రీశ్రీశ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయ అభివృద్ధికి మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి నిధులు కేటాయించారు. తాజాగా ఆలయాన్ని సందర్శించిన ఆయన ఎమ్మెల్సీ నిధుల నుంచి రూ.14 లక్షలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. అలాగే పట్టణానికి చెందిన అనుగోజు నరసింహాచారి, ఆయన కుమారులు రూ.1,00,116 చెక్కును ఎమ్మెల్సీ చేతుల మీదుగా కమిటీ బాధ్యులకు అందజేశారు. సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేములవాడ మదన్‌మోహన్, చొల్లేటి కృష్ణమాచార్యులతో పాటు రామోజీ రాముడు, అద్దంకి నాగేశ్వరరావు, చలపతి, రవీంద్రచారి, వెంకటాచారి, నర్సింహాచారి పాల్గొన్నారు.

రామాలయానికి సిమెంట్ వితరణ

భద్రాచలం: శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానానికి నాగార్జున సిమెంట్స్ యాజమాన్యం రూ.50వేల విలువైన 151 సిమెంట్ బస్తాలను సోమవారం వితరణగా అందజేసింది. వీటిని దేవస్థానం పరిధిలో జరిగే ఇంజనీరింగ్ పనులకు వినియోగించాలని కోరుతూ ఆ సంస్థ ప్రతినిధులు ఈఈ రవీందర్‌కు అందచేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కళోత్సవాన్ని జయప్రదం చేయండి

మణుగూరు రూరల్: సింగరేణి కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గోదావరిఖనిలో జరగబోయే సింగరేణి కళాకారుల కళోత్సవాన్ని జయప్రదం చేయాలని మణుగూరు ఏరియా సింగరేణి ఉద్యోగ కళాకారులు పిలుపునిచ్చారు. సోమవారం పీవీ కాలనీ సీఈఆర్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ... ఈ కళోత్సవానికి సింగరేణి సీనియర్ కళాకారులు, ఔత్సాహిక కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కళాకారులు ఎస్ డేవిడ్ రాజ్, ఎస్‌సిహెచ్ పవన్‌కుమార్, సురేందర్, నరసయ్య, శ్రీనివాస్, కోడిరెక్కల శ్రీనివాస్, దీపక్ రాజ్‌కుమార్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ డిగ్రీలో ప్రవేశాలు

భద్రాచలంటౌన్: భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2023-24 విద్యా సంవత్సరానికి డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ డి.భద్రయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్టడీ సెంటర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

స్పోర్ట్స్ స్కూల్స్‌లో ప్రవేశానికి రేపు ఎంపికలు

చండ్రుగొండ: కరీంనగర్, హకీంపేటలో గల స్పోర్ట్స్‌స్కూల్స్‌లో 4, 5 తరగతుల్లో ప్రవేశానికి ఈ నెల 5న, చండ్రుగొండలోని ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలోని క్రీడా ప్రాంగణంలో ఎంపికలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ సత్తెనపల్లి సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చండ్రుగొండ, అన్నపురెడ్డిపల్లి మండలాల్లోని అర్హత, ఆసక్తికలిగిన బాలబాలికలు, స్టడీ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డ్ జిరాక్స్‌లతో హాజరుకావాలని పేర్కొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలి

బూర్గంపాడు: ఐటీసీ పీఎస్‌పీడీలో స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కాంగ్రెస్ నాయకులు భజన సతీష్ కోరారు. సోమవారం బూర్గంపాడులో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ... ఐటీసీ పీఎస్‌పీడీ విస్తరణ జూలై 14న నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణకు మండలంలోని యువత పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

భద్రాచలంటౌన్: భద్రాచలం డివిజన్‌లో ఉపాధి లేక ఖాళీగా ఉన్న యువతకు ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రజాపరిరక్షణ సంఘం అధ్యక్షుడు పిలకా లక్ష్మణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి యువతకు ఉపాధి కల్పించి చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

బైక్ చోరీపై కేసు నమోదు

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో బైక్ చోరీ జరగగా బాధితుడి ఫిర్యాదుతో సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. గతనెల 28న రాత్రి ఇంట్లో బైక్ పార్క్ చేసిన రాజశేఖర్ హైదరాబాద్ వెళ్లి ఆదివారం వచ్చే సరికి చోరీ జరిగింది. ఈమేరకు ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

దాడి ఘటనపై..

పట్టణంలోని కొత్తపేట కాలనీలో జరిగిన దాడికి సంబంధించి పోలీసు కేసు నమోదైంది. కాలనీకి చెందిన వంశీ అదే కాలనీకి చెందిన పరమేష్‌ను మద్యం ఎందుకు తాగుతున్నావని అడగడంతో పాతకక్షలను దృష్టిలో ఉంచుకుని దాడి చేశాడు. అంతేకాక వంశీ భార్యను కూడా దూషించడంతో వారు పోలీసులను ఆశ్రయించగా పరమేష్‌పై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

పుస్తకాలు అరకొరగానే..

విద్యార్థులందరికీ అందక బోధనలో ఇక్కట్లు

- మండలానికి కావాల్సిన పాఠ్యపుస్తకాలు 16,584
- కానీ వచ్చినవి 13,928..



మండలానికి వచ్చిన పుస్తకాలు



పుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు (ఫైల్)

దుమ్ముగూడెం: ప్రభుత్వ బడుల్లో ఉచితంగా నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం, అధికారులు చెబుతున్నా ఆచరణలో సాధ్యం కావడంలేదు. సౌకర్యాలు, బోధన మాట పక్కన పెడితే ఏజెన్సీలోని పాఠశాలకు సరిపడా పుస్తకాలు, దుస్తులు కూడా సరఫరా చేయలేక యంత్రాంగం చేతులెత్తేసింది. 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభమై సుమారు నెల గడుస్తుండగా.. నేటికీ పూర్తిస్థాయిలో పుస్తకాలు రాకపోగా.. మిగిలినవి ఎప్పుడొస్తాయో ఎవరూ చెప్పలేని పరిస్థితి నెలకొంది.

మండలంలో ఇలా..

మండలంలో ఆశ్రమ పాఠశాలలు కాకుండా ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు 78 పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలలో 3,953 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరికి అన్ని టైటిల్స్ కలిపి 16,584 పుస్తకాలు అవసరం కాగా, నేటి వరకు 13,918 పుస్తకాలను మాత్రమే మండలానికి సరఫరా అయ్యాయి. ఇంకా వివిధ తరగతుల 2,666 పుస్తకాలు రావాల్సి ఉంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇంగ్లీషు మీడియం పాఠశాలలకు సైతం పుస్తకాలు సరిపడా రాకపోవడం గమనార్హం. ఏజెన్సీలోని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలకు పంపే పరిస్థితి లేకపోవడం.. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లిష్ బోధన ప్రారంభిస్తున్నామనే ప్రభుత్వ ప్రకటనతో సంతోషించారు. కానీ బోధన మాటేమో కానీ నేటికీ పుస్తకాలు కూడా అందక తల్లిదండ్రులు అయోమయంలో పడ్డారు.

పైపై హంగులేనా..?

మన ఊరు-మన బడి ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించారు. అయితే, ఆచరణలో పుస్తకాలు అందక.. బోధన సాగకపోవడంతో పైపై హంగులతోనే మభ్యపెడుతున్నారా అనే విమర్శలు వస్తున్నాయి. బడిబాటలో భాగంగా ఇంటింటికీ వెళ్లిన ఉపాధ్యాయులు.. నాణ్యమైన విద్య అందిస్తాం, ఉచిత పుస్తకాలు, యూనిఫాం ఇస్తాం అంటూ చేర్పించుకోగా.. ఇప్పుడు పుస్తకాలు సరిపడా రాకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులకు ఏం సమాధానం చెప్పాలో తెలియక ఇబ్బంది పడుతున్నారు. ఇకనైనా విద్యార్థులకు సరిపడా పుస్తకాలు, ఆశ్రమ పాఠశాలల్లో చదివే నాన్ బోర్డర్ విద్యార్థులకు యూనిఫాం అందచేసేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఇంకొన్ని పుస్తకాలు రావాలి..



2023-24 విద్యాసంవత్సరానికి మండలానికి కావాల్సిన పుస్తకాల్లో ఇంకొన్ని పుస్తకాలు రావాల్సి ఉంది. అవి కూడా త్వరలోనే వచ్చే అవకాశం ఉంది. పుస్తకాలు రాగానే విద్యార్థులకు అందచేస్తాం. అప్పటి వరకు బోధనలో ఇబ్బంది ఎదురుకాకుండా పర్యవేక్షిస్తాం.

– సున్నం సమ్మయ్య, ఎంఈఓ, దుమ్ముగూడెం

గిరిజన బంధువు సీఎం కేసీఆర్

- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు
- పోడు రైతులకు పట్టాల పంపిణీ



కరకగూడెం: పోడు పట్టాలను అందజేస్తున్న ప్రభుత్వ విప్ రేగా



అశ్వారావుపేటరూరల్: పోడు హక్కు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

కరకగూడెం: గిరిజనులకు పోడు పట్టాలు అందించి దశాబ్దాలనాటి సమస్యకు పరిష్కారం చూపిన సీఎం కేసీఆర్ గిరిజన బంధువు అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన పోడు పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మండలంలోని 16 గ్రామపంచాయతీల పరిధిలోని సుమారు 1,585 గిరిజన రైతులకు గాను 4,363 ఎకరాలకు సంబంధించి పోడు హక్కు పత్రాలందించారు. అంతకు ముందు మండలంలోని భట్టుపల్లి గ్రామంలో బోరు పనులు, ప్రధాన రహదారికి ఇరువైపుల డ్రెయినేజీ నిర్మాణం, కేజీబీవీ పాఠశాలలో ప్రహరీ పనులకు శంకుస్థాపన చేసి, పడిగాపురంలో హైలెవెల్ బ్రిడ్జిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాళిక, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధే ధ్యేయం

మణుగూరు రూరల్ : పల్లెల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. మండలంలోని పలు గ్రామపంచాయతీల్లో ఎమ్మెల్యే రేగా కాంతారావు పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముత్యాలమ్మనగర్ గ్రామపంచాయతీలో బీటీ రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం సమితిసింగారం గ్రామపంచాయతీ పరిధిలో ఓవర్ హెడ్ ట్యాంక్, పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఎంపీపీ కారం విజయకుమారి, జెడ్పీటీసీ పోశం నరసింహారావు, సర్పంచులు కొమరం జంపేశ్వరి, బచ్చల భారతి, ఎంపీటీసీ కలగూర శంకర్, ఎంపీఓ పల్నాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే పోడు హక్కు పట్టాలు

అశ్వారావుపేటరూరల్/ అన్నపురెడ్డిపల్లి: అర్హులైన ప్రతీ ఒక్కరికి పోడు హక్కు పట్టాలు వస్తాయని, ఈ విషయంలో ఆందోళన చెందొద్దని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. అశ్వారావుపేట, అన్నపురెడ్డిపల్లి మండలాల్లో పోడు సాగుదారులకు హక్కుపట్టాలు అందజేశారు. అశ్వారావుపేట మండలంలోని వేదాంతపురం పంచాయతీలో 81 ఎకరాలకు 111 మందికి, ఊట్లపల్లిలో 233 ఎకరాలకు 380 మందికి, కేశప్పగూడెంలో 157 మందికి 276 ఎకరాలకు హక్కు పత్రాలు అందజేశారు. అన్నపురెడ్డిపల్లి మండలంలో భీమునిగూడెం, పెద్దిరెడ్డిగూడెం, కోయకట్టుగూడెం, అబ్బుగూడెం, రాజాపురం గ్రామాలలో నిర్వహించిన సమావేశాల్లో గిరిజన రైతులకు పోడు పట్టాలను, కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. అశ్వారావుపేట మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీపీ శ్రీరామ్మూర్తి, సర్పంచ్‌లు సోని శివశంకర ప్రసాద్, సాధు జోత్స్నబాయి, కొమరం బాబురావు, నాయకులు బండి పుల్లారావు, మందపాటి మోహన్‌రెడ్డి, యూఎస్ ప్రకాశ్‌రావు, చిన్నంశెట్టి వెంకట నరసింహం, సంపూర్ణ, రవి, అన్నపురెడ్డిపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ సున్నం లలిత, జెడ్పీటీసీ భారత లాలమ్మ, గుంపెన పీఏసీఎస్ చైర్మన్ బోయినపల్లి సుధాకర్, వైస్ ఎంపీపీ మామిళ్లపల్లి రామారావు, తహసీల్దార్ భద్రకాళి, ఎంపీడీఓ అన్నపూర్ణ, ఏఓ అనూష, నాయకులు భూపతి నరసింహారావు, నర్సారెడ్డి, వీరబోయిన వెంకటేశ్వర్లు, కొత్తూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అశ్వాపురం: పోడు భూములకు పట్టాలు ఇవ్వడం చారిత్రాత్మకమని మొండికుంట సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి అన్నారు. పోడు రైతుల దశాబ్దాల కళ నెరవేర్చిన సీఎం కేసీఆర్ చిత్ర పటానికి సోమవారం మొండికుంటలో సర్పంచ్ మల్లారెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్, గిరిజన నాయకులు పాయం సీతరాములు, తెల్లం లాలయ్య, వెంకన్న, భద్రం, శ్రీను, పొట్టెమ్మ, గిరిజనులు పాల్గొన్నారు.

‘సికిల్ సెల్’ స్క్రీనింగ్ ప్రారంభం



అన్నపురెడ్డిపల్లి: పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యురాలు



ములకలపల్లిలో..



దమ్మపేట: పరీక్షలను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ

దమ్మపేట: సికిల్ సెల్ ఎనిమియా స్క్రీనింగ్ పరీక్షలను జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు మండల పరిధిలోని అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో ప్రారంభించారు. సోమవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సికిల్ సెల్ ఎనిమియా నిర్మూలన కార్యక్రమంలో భాగంగా, మండల పరిధిలోని అంకంపాలెం, గొల్లగూడెం బాలికల ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్షలను ప్రారంభించారు. ఈ పరీక్షలను పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డాక్టర్ దివాకర్, హెచ్ఎం విజయలక్ష్మి, సర్పంచ్ కాక అనూష, ఎంపీటీసీ సోడెం మహాలక్ష్మి, గంగరాజు, భరత్, హెచ్‌వీ ర్తతమ్మ, ఏఎన్ఎం లక్ష్మి, జయ పాల్గొన్నారు.

ములకలపల్లి : మండలకేంద్రంలోని మంగపేట ప్రాథమిక వైద్య ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో స్థానిక గురుకుల పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వంద మంది విద్యార్థినులకు సికిల్ సెల్ ఎనిమియా (రక్తహీనత) పరీక్షలు నిర్వహించి, నెగిటివ్‌గా గుర్తించారు. వైద్యాధికారి సాయికల్యాణ్, హెల్త్ సూపర్‌వైజర్ శ్రీకృష్ణ, ధనలక్ష్మి, నాగమణి, ఏఎన్ఎం విజయలక్ష్మి, సావిత్రి, రమాదేవి, ప్రియాంక, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలికల కళాశాలలో సోమవారం జాతీయ సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన స్క్రీనింగ్ కార్యక్రమాన్ని మండల వైద్యాధికారిణి డా.ప్రియాంక ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ కవిత, డీపీఎంఓ వెంకటేశ్వరరావు, హెచ్ఈఓ కృష్ణయ్య, హెచ్ఎస్ నాగేశ్వరరావు, ఏఎన్ఎంలు చంద్రకాంత, నాగజ్యోతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు దళితబంధు ఇవ్వాలి

దమ్మపేట: అర్హత గల ప్రతీ ఒక్కరికి దళితబంధు, వ్యవసాయ కార్మికులకు రోజువారీ కనీస వేతనంగా రూ.600 ఇవ్వాలని కోరుతూ, దళిత హక్కుల పోరాట సమితి, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో, తహసీల్దార్ స్వామికు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అర్హత గల ప్రతీ ఒక్కరికి దళిత బంధుతో పాటుగా మూడు ఎకరాల భూమిని ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నక్కా నాగమణి, ధర్మ, శివక్రుష్ణ, తుపాకుల శాంతి తదితరులు పాల్గొన్నారు.

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

కరకగూడెం: తెలంగాణలో త్వరలో జరుగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని పార్టీ మండలాధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ... ఆదివారం ఖమ్మంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ జనగర్జన సభను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

‘వంగవీటి’ విగ్రహావిష్కరణ

అశ్వారావుపేటరూరల్: వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. మండలంలోని నారాయణపురం గ్రామంలో పన్నాస పూర్ణచంద్రరావు (కాళ్లపాలెం బుజ్జి) విగ్రహాన్ని అందించగా, ఆయనే ఆవిష్కరించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జెడ్పీటీసీ చిన్నంశెట్టి వరలక్ష్మీ, సొసైటీ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ నిర్మల పుల్లారావు, యూఎస్ ప్రకాశ్‌రావు, తాడేపల్లి రవి, చందా లక్ష్మీనర్సయ్య, ఆకుల శ్రీను, నులకాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల పంపిణీ

దుమ్ముగూడెం: మండలంలో మహాదేవపురం, అంజుబాక, గౌరవరం, గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని ప్రజలకు తెలియజేస్తూ సోమవారం బీజేపీ నాయకులు కరపత్రాలు పంపిణీ చేశారు. పెద్దమలు అవినాష్ కాంత్,రాష్ట్ర గిరిజమోర్చ ఉపాధక్షులు చెరుకూరి సతీష్ కుమార్, మండల అధ్యక్షుడు తెల్లం శేఖర్, కిసాన్ మోర్చా మండలాధ్యక్షులు తెల్లం చలపతి, బూత్ అధ్యక్షులు శ్రీను, సారయ్య,లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

మున్నూరుకాపుల పోస్ట్‌కార్డు ఉద్యమం

అశ్వాపురం: రాష్ట్రంలో మున్నూరుకాపు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో అశ్వాపురం మండల మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పోస్టాఫీస్‌లో పోస్ట్‌కార్డు ఉద్యమాన్ని సోమవారం సంఘం అధ్యక్షుడు కమటం వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆసా శ్రీనివాసరావు, ఊసా అనిల్, పర్వత నరేష్, కమటం సురేష్, తోట శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, పూజల రవి, దండి నాగేశ్వరరావు, కమటం వీరన్న, ఉపేందర్, మానాది సంతోష్ పాల్గొన్నారు.

శివాలయంలో పూజలు



స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా ఆలయంలో చండీ హోమం నిర్వహించి అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

గోనెల నానికి సేవారత్న అవార్డు



అవార్డు అందుకుంటున్న నాని

బూర్గంపాడు: బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు గోనెల నానికి రాష్ట్ర ముదిరాజ్ సంఘం, ముదిరాజ్ చైతన్య వేదికల ఆధ్వర్యంలో పండగ సాయన్న సేవారత్న అవార్డు అందించారు. సోమవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాని అవార్డు అందుకున్నారు. గోదావరి వరదల సమయంలో గోనెల చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును అందించారు. ఈ మేరకు నానిని పలువురు అభినందించారు.

సమ్మె నోటీస్ అందజేసిన జీపీ కార్మికులు

దమ్మపేట: పంచాయతీ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ నాగేశ్వరరావుకు సమ్మె నోటీసును అందజేశారు. సోమవారం మండల వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు, ఈ నెల 6 నుంచి సమ్మెకు దిగుతున్నామని తెలియజేస్తూ నోటీసు అందజేశారు. సీఐటీయూ జిల్లా నాయకులు పిట్టల అర్జున్, ప్రభాకర్, బసవయ్య, రామకృష్ణ, రాంబాబు, అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు రూరల్: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ, ఇఫ్టూ సంఘాల ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. నాయకులు గౌస్, రంగ, ఎన్.వెంకటేశ్వర్లు, శంకర్, వీరన్న, వెంకటేశ్వర్లు, రమేష్, వీరభద్రం పాల్గొన్నారు.

బూర్గంపాడు: సారపాక గ్రామపంచాయతీ అధికారులకు సీఐటీయూ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు సమ్మె నోటీస్ అందించారు. సీఐటీయు మండల కన్వీనర్ బర్ల తిరుపతయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు, చారి, సతీష్, ఏడుకొండలు, జాన్, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు

ప్లాస్టిక్ నివారణ దినోత్సవం

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీ నగరం సీఎస్ఐ స్కూల్ పిల్లలకు ప్లాస్టిక్ నివారణ దినోత్సవం సందర్భంగా ఇరిగేషన్ టెక్నికల్ ఆఫీసర్ ఎండి మస్తాన్ వలి బేగ్ చేతి సంచులు, బిస్కెట్లు సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేమన, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

భద్రాచలంఅర్బన్: పట్టణంలోని జీయర్ మఠం, వికాస తరంగణి వారి సంయుక్త ఆధ్వర్యంలో విష్ణు సహస్ర నామ స్తోత్రంలో ఏ శ్లోకానైనా చెప్పగలిగే ద్రాక్షాయనిని సోమవారం సన్మానించారు. జీయర్ మఠం అధ్యక్షుడు గట్టు వెంకటాచార్య, చక్రవర్తుల లక్ష్మీనరసమ్మ, వై. వెంకటేశ్వరరావు, గీత, శ్రీనివాస్, నాగేశ్వరరావు, వనజారాం, తాళ్లపూడి రాము, అధిక సంఖ్యలో వికాస తరంగణి, జీయర్ మఠం శ్రేణులు పాల్గొన్నారు

‘ఆశ్రమ’ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

భద్రాచలంఅర్బన్: గిరిజన ఆశ్రమ పాఠశాలల హాస్టల్ వర్కర్లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కోరుతూ సోమవారం హైదరాబాద్‌లోని గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.బ్రహ్మచారి అధ్యక్షతన జరిగిన ధర్నా సభలో బి.మధు మాట్లాడారు. కార్మికులను ఔట్ సోర్సింగ్ కార్మికులుగా మార్చి వేతనాలు తగ్గించాలని చేస్తున్న ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. నాయకులు రత్నం రాజేందర్, సురేందర్, హీరాలాల్, శ్రీను, అనంతరాములు, పద్మ, రాములు, జయ, లక్ష్మణ్‌నాయక్, రాము, డి.శ్రీనివాస్, పున్నమ్మ, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో గురుపౌర్ణమి

గురుపౌర్ణమి వేడుకలు సోమవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా ఆలయాలు కిటకిటలాడాయి. బాబా వారిని ప్రత్యేకంగా అలకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తీర్థప్రసాదాలు పంచిపెట్టగా మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



భద్రాచలంటౌన్: సాయిబాబాకు పూజలు నిర్వహిస్తున్న ఏఎస్పీ పరితోష్ పంకజ్



అశ్వారావుపేటరూరల్: పూజలు చేస్తున్న భక్తులు



బూర్గంపాడులో..



చండ్రుగొండ: బాబా పల్లకీసేవ..



దమ్మపేట: పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే తాటి



అశ్వాపురంలో..



మణుగూరు రూరల్: పూజలు చేస్తున్న భక్తులు



దుమ్ముగూడెం: బాబాకు అభిషేకం..



ములకలపల్లిలో..

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | లక్ష్మయ్య, ACO - 8074270476
కొత్తగూడెం యాకూబ్ పాషా - 80083 21148 | భద్రాచలం కె. హరేంద్ర - 99632 02011
పినపాక ఎన్. లక్ష్మయ్య - 80742 70476 | ఇల్లందు బి. కిషన్ - 63052 41411
అశ్వారావుపేట ఎన్. దుర్గాంప్రసాద్ -79979 58226 | టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

యస్.రవిబాబు - 99516 02914
కె. మధు - 97059 44416